అంబేద్కర్ దళిత రత్న అవార్డు అందుకున్న ఇరుగు నాగరాజు

విశ్వంభర, హైదరాబాద్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో మలక్పేట నియోజకవర్గానికి చెందిన తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు ఇరుగు నాగరాజు కి "దళిత రత్న" అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును ఉత్సవాల కమిటీ వైస్‌చైర్మన్లు గంట సుదర్శన్ చేతుల మీదుగా అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల ఆశాజ్యోతి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ అవార్డు అందుకోవడం తనకు గొప్ప గౌరవంగా భావి స్తున్నానని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ మరింత సేవ చేయాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

భౌరంపేట్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

విశ్వంభర, కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ ఆర్ఎస్ఎస్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న శతాబ్ది వేడుకలలో భాగంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా శ్రీ ఉదయ్ మహారాజ్ స్వామీజీ (యోగధారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హిందూ ధర్మ ప్రచారకులు బోధన్) హాజరై ధార్మిక విలువలు, సంస్కృతి పరిరక్షణపై సందేశం ఇచ్చారు. మహిళా వక్తగా శ్రీమతి ఉషా ముదిగొండ (రాష్ట్ర సేవికా సమితి, బర్కత్ పూర, భాగ్ ప్రముకులు, భాగ్యనగర్ ఏబీవీపీ వైస్ ప్రెసిడెంట్) హాజరై యువతలో దేశభక్తి, సేవా భావం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్య వక్తగా శ్రీ గాజుల శివశంకర్ (RSS ప్రచారకులు, తెలంగాణ ప్రాంతీయ ప్రముకులు) పాల్గొని హిందూ సమాజ ఐక్యతపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. కార్యక్రమం సందర్భంగా భజనలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్థానిక యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి మరింత శోభ తీసుకొచ్చారు.

ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి

విశ్వంభర, మంథని: రైతు భరోసా విడుదల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంథని, రామగిరి, కమాన్పూర్, ముత్తారం.పాలకుర్తి మండలాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐటి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. సోమవారం కాటారంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రైతు భరోసా విడుదల కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో, ఐటి మంత్రి శ్రీధర్ బాబు, మంత్రివర్గ సహచరులు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొననున్నారు. రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. సోమవారం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు దిశానిర్దేశం చేశారు. అలాగే కార్యక్రమం సజావుగా జరిగేలా బాధ్యతలు కేటాయించి, ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో మంథని, రామగిరి, కమాన్పూర్, ముత్తారం పాలకుర్తి మండలాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ మోసాలు, నిషేధిత పొగాకు విక్రయాలపై పోలీసుల చర్యలు

విశ్వంభర, హైదరాబాద్ : సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే విద్యార్థులకు నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అంబర్‌పేటలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సు, ఆకస్మిక తనిఖీల సందర్భంగా అధికారులు ఈ సూచనలు చేశారు. అంబర్‌పేట న్యూ పటేల్‌నగర్‌లోని ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత మూర్తి మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాల నుంచి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద కాల్స్, లింకులు, ఓటీపీలు షేర్ చేయవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ జగన్, సీఐ కిరణ్ కుమార్, ఎస్ఐ మేఘన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అంబర్‌పేట పరిధిలోని పాఠశాలలు, కళాశాలల సమీపంలో పాన్ షాపులు, కిరాణా దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పటేల్ నగర్, బాగ్ అంబర్‌పేట్, మారుతి నగర్ ప్రాంతాల్లోని దుకాణాల్లో సుమారు రూ.30,000 విలువైన నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థులకు ఇవి విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, లవంగు ఆంజనేయులు, సిద్ధార్థ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, బస్తీవాసులు పాల్గొన్నారు.

హరి బౌలి డివిజన్‌లో సోను బాయ్‌కు మద్దతు వెల్లువ

విశ్వంభర, హైదరాబాద్: హైదరాబాదు హరి బౌలి డివిజన్‌కు చెందిన కృష్ణా సాగర్ పోతరాజు, ఆయన అనుచరులు సోను బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కవిత చేతుల మీదుగా కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు సోను బాయ్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హరి బౌలి డివిజన్‌లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈనెల 25న నూతన పార్టీ కార్యక్రమాల నేపథ్యంలో పోస్టర్‌ను విడుదల చేశారు. రాబోయే సభను విజయవంతం చేయాలని ప్రజలను సోను బాయ్ కోరారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్, కళ్యాణ్, మల్లికార్జున, అరుస్, శ్రీకర్ రాజు, ఓంకార్, అనిల్, మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సిందే

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కాంగ్రెస్ నేతలు ప్రజల్లో తిరిగే పరిస్థితి ఉండదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. వారికి ఇస్తామన్న భూమి, పెన్షన్ సహా ఇతర హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చి 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా ఇంకా ఉద్యమకారులు తమ డిమాండ్ల సాధన కోసం చలో సెక్రటేరియట్ కు వెళ్లడం, పోలీసులు వారిని అరెస్ట్ చేసి నిర్బంధించే పరిస్థితి రావడం దురదృష్టమన్నారు. రాష్ట్ర సాధనలో ముందున్న ఉద్యమకారులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ లో సరైన గౌరవం దక్కలేదన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలన్నారు. శనివారం పోలీసుల నిర్బంధంలో ఉన్న 600 మంది ఉద్యమకారులను విడిపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చలో సెక్రటేరియట్ కు బయల్దేరారు. పోలీసులు వారిని అడ్డుకొని మెహదీపట్నం, నాంపల్లి, పంజాగుట్ట సహా వివిధ

పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఠాణాలో పోలీసుల నిర్బంధంలో ఉన్న ఉద్యమకారులకు ఆమె సంఘీభావం ప్రకటించారు. అరెస్ట్ చేసిన వారందరినీ విడిచిపెట్టే వరకు తాను పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లేది లేదని అక్కడే బైఠాయించారు. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి అరెస్ట్ చేసిన ఉద్యమకారులందరినీ విడిపించారు.

ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు..

అనంతరం కవిత మాట్లాడుతూ అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లతో పాటు అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్న ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. అసెంబ్లీలో ఉద్యమకారుల కోసం బిల్లు పెడతామని చెప్పి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొట్లాడి రాష్ట్రం తెచ్చుకున్న ఉద్యమకారులకు వారి హక్కులను సాధించుకోవటం పెద్ద కష్టం కాదన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వకుంటే భూ పోరాటాలు చేసి భూమి ఆక్రమించుకుంటామని హెచ్చరించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పై 10కోట్ల పరువు నష్టం దావా

లీగల్ నోటీసులు పంపిన మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్

విశ్వంభర, ఎల్బీనగర్ : గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చివరి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేసిన డాక్టర్ రామ్ నరసింహ గౌడ్ పైన చేసిన అవినీతి , వక్తిత్వనిహననం చేసిన చిలుక మధుసూదన్ రెడ్డి పైన పదికోట్ల పరువు నష్టం వేసిన డాక్టర్ రామ్ నరసింహ గౌడ్.ఈ సందర్భంగా రామ్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ మార్కెట్ పరిధిలో వచ్చే అప్పటి ప్రజా ప్రతినిధులు సబితా ఇంద్రరెడ్డి, మల్లారెడ్డి ,మంచి రెడ్డి కిషన్ రెడ్డి,సుదీర్ రెడ్డి,సుభాష్‌రెడ్డి ,ఎంపీలు ఏనుముల రేవంత్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, రంజిత్ రెడ్డి నూతన లైసెన్స్ లు రైతులకు, వ్యాపారస్తులకు ఇవ్వాలని వాళ్ళు ఇచ్చిన సిపారసుల లెటర్స్ ప్రకారం మార్కెట్ కమిటీ తీర్మానం చేసిన తర్వాత తెలంగాణ రాష్టంలో ఉన్న మార్కెట్ కమిటీలు ఇచ్చిన విధంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ మా పాలకవర్గం సభ్యులు ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు, కొంతమంది ఉద్యోగ సంఘము నాయకులు మార్కెట్ పైన , బలహీన వర్గాలకు చెందిన నా పైన చేసిన కుట్ర ఆధిపత్యం పోరులో నైతిక విలువలకు కట్టుబడి నా యొక్క చైర్మన్ పదవికి రాజీనామా చేస్తు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కి లేటర్ ఇవ్వడం జరిగినది .కానీ నా విశ్వాసనియత పరిగణలోకి తీసుకోని నా రాజీనామాను అమోదించ లేదు అని అయన తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీలోని కొంతమంది బడా ప్రజాప్రతినిధులు బిజెపి పార్టీ కార్పొరేటర్స్ తో లోపయికారి ఒప్పందం చేసుకొని నా మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా చేపించినారు..ఆయన కెసిఆర్ సర్కార్ స్పందించలెదు అనే విషయంని గుర్తు చేసుకోవాలిని మధుసూదన్ రెడ్డిని డిమాండ్ చేశారు.వెంటనే బీజేపీ నాయకులు , కార్పొరేటర్స్ అప్పటి గవర్నర్ తమిళసై కి పిర్యాదు చేయడంతో జోక్యం చేసుకొవడం నా నుండి ఎలాంటి వివరణ తీసుకోకుండా ఎకపక్షంగా, అన్యాయంగా మార్కెటింగ్ శాఖవారు నా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి పై నిర్ణయం తీసుకోవడంతో చైర్మన్ పదవిని కోల్పోవడం జరిగింది అనే విషయం మధుసూదన్ రెడ్డికి తెలిసినప్పటికి ఇల్లాంటి చిల్లర వాక్యాలు గర్హనీయం అన్నారు..మధుసూదన్ రెడ్డి మార్కెట్ సిబ్బందిని మరియు మార్కెట్ కమిటీ పాలక వర్గం సభ్యులను, వ్యాపారస్తులను అనాదికారికంగా ఆర్థిక లావాదేవీలా విషయం లో బెదిరించడం,నీవు మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి అనధికారికంగా తీసుకున్న సస్పెండ్ జీవో(2021) కాపీని సోషల్ మీడియాలో పెట్టినావు . కానీ నాపైన దుష్ప్రచారం చేసిన


G.ABHIJEETH
K.SHIVA KUMAR
ESHU
ASSOCIATE ADVOCATES

O/o.H.No.13-13-130/1/2, P AND T COLONY
DILSUKHNAGAR, RANGA REDDY-60
CELL No.9397857459

R.P.A.D.

To
Chiluka Madhusudhan Reddy,
S/o. Yadhi Reddy,
Aged 42 years,
Occ Chariman Agricultural Market Committee,
Gaddianaram, At Batasingaram,
Abdullpuramet, Ranga Reddy District-501513

Under the instructions of my client Dr. Ramanarsaiah Veeramalla, S/o. Sri Ramulu Goud, Aged: 42 years, Occ: Advocate, R/o.H.No.11-10-370/502, Raghavendra Havens, Road No.1, Telephone Colony, SRK puram, Ranga Reddy. I address you this legal notice as follows:

1. My client states that he is BRS leader and previously held several respectable posts in the party and is highly reputable individual with commendable academic carrier which include academic excellence which include MSW, M.COM, LL.M., it will not be out of place to mention that my client is Ph.D in law from the prestigious OSMANIA UNIVERSITY it will not be out of place to mention that my client was felicitated by the Governor upon completion of his Doctorate thus showing his commendable academic carrier.
2. My client further states that he has been working on various fronts for the welfare of the community and is presently from 2010 pursuing legal filed as a respectable High court Advocate. my client states that during his carrier as advocate my client has helped several individuals who lacked proper legal presentation.
3. My client states that my client during his legal profession as discharged his duties also received training in administration of justice for the year 2011-12 for a tenure of three years appointed by the collectorate Ranga Reddy, Andhra Pradesh.
4. My client states that my client previously worked as Chariman Agricultural Market Committee, Gaddianaram, At Batasingaram during his tenure my client discharged his due with utmost sincerity however due to political disputes within the party my client was wrongfully discharged from his duties.
5. My client further states that he has high standing in the society and is very respected individual.

దానిలో ఉన్న అసలు విషయాన్ని దాచి పెట్టి కూడా "అవినీతి జరిగినది" అని ప్రచారం చేశారు. గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులు, వ్యాపారస్థులు నూతన లైసెన్స్ కు చేలించిన ఫీజు మార్కెట్ బ్యాంకు లో జమ అయింది అనే విషయం తెలిసి కూడా మధుసూదన్ రెడ్డి నాపై నిరాధారన అవినీతి ఆరోపణలు , వక్తిగతంగా బలహీనమైన ఆరోపణలు చేయడం మరియు తన అనుచరుల ద్వారా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ఆయన అహకారం నికి నిదర్శనమని అన్నారు.

మహిళా బిల్లు వెంటనే అమలు చేయాలి

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: చట్టంగా మారిన మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ బిల్లు ఆమోదించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చిందని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శించాయి. మహిళా బిల్లును ప్రత్యేకంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, మహిళా రిజర్వేషన్‌లు అమలులోకి తేవాలని, తెలంగాణపై విద్వేషపూరితంగా పార్లమెంట్‌లో మాట్లాడిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని, తెలంగాణ సమాజానికి బీజేపీ క్షమాపణ చెప్పాలని సమావేశం డిమాండ్ చేసింది. డీలిమిటేషన్ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోయేలా సమర్థవంతంగా వ్యవహరించిన ఇండియా కూటమిని వక్తలు అభినందించారు. 'సమాఖ్య రాజ్యాంగానికి తూట్లు పొడిచే డీలిమిటేషన్' అనే అంశంపై తెలంగాణ సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో కన్వీనర్ కరుణాకర్ దేశాయి అధ్యక్షతన శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ కుట్ర, కుతంత్రంతోనే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ బిల్లును కలిపి ప్రవేశపెట్టిందని విమర్శించారు. డీలిమిటేషన్ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం ఇండియా కూటమి ప్రజాస్వామిక ఘన విజయమన్నారు. పార్లమెంట్‌లో మూడింట రెండొంతుల మెజారిటీ లేకుండానే మహిళా బిల్లుతో గెలుస్తామని కుట్ర పూరితంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. మహిళా బిల్లుకు అందరం అనుకూలమేనని, మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ బిల్లు తెచ్చినందుకు వ్యతిరేకించామని స్పష్టం చేశారు. రాజకీయ అవసరాల కోసం ఎత్తుగడగా మహిళా బిల్లును బీజేపీ వాడుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ ఏర్పాటుపై అవహేళన..

మహిళా బిల్లును వెంటనే తీసుకరావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోదండరాం డిమాండ్ చేశారు. ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ముక్త కంఠంతో ఖండించాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ ఏర్పాటును అవహేళన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ కూడా గతంలో అన్యాయంగా వ్యాఖ్యలు చేశారన్నారు. అన్ని రాష్ట్రాల విభజన జరిగిన విధానాలనే తెలంగాణ విభజన విషయంలో పాటించారని తెలిపారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో మెజారిటీ ఉందని బీజేపీ, ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రజలు, కార్మికులకు వ్యతిరేకమైన అనేక బిల్లులు తీసుకొచ్చిందని విమర్శించారు. తనకు బలమైన ప్రాంతాలుగా ఉన్న రాష్ట్రాలలో సీట్లు పెంచుకునేందుకు బీజేపీ డీలిమిటేషన్ బిల్లు తెచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తితో బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యానించారని, దేశ విభజనకు ఆర్ఎస్ఎస్ కారణమనే విషయం తేజస్వీ సూర్య తెలుసుకోవాలన్నారు.ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. దక్షిణాదికి 24 శాతం సీట్లు ఉంటే వాటిని 20 శాతానికి తగ్గించేందుకు డీలిమిటేషన్ కుట్రతో తీసుకొచ్చారని మండిపడ్డారు. దీంతో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందన్నారు. సీపీఐఎంఎల్ (న్యూడెమొక్రసీ) రాష్ట్ర నాయకులు కె.గోవర్ధన్ మాట్లాడుతూ..దక్షాణాది రాష్ట్రాలను రెండో తరగతికి దిగజార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర పన్నిందని విమర్శించారు. ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఆమోదం పొందిన బిల్లును మరోసారి తీసుకరావడం అవివేకమన్నారు. వందలాది మంది ప్రాణాత్యాగాలతో తెలంగాణ వచ్చిందని, తేజస్వి సూర్య వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ బండి సంజయ్, కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విమలక్క మాట్లాడుతూ, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా బీజేపీ ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లు తీసుకొచ్చిందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నర్సింహ, కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, కాంగ్రెస్ నాయకులు లూబ్నా సర్వత్, రాజలింగం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ పాల్గొన్నారు.

కెసిఆర్ సభతో కాంగ్రెస్ వెన్నులో వణుకు

బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి, మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర

విశ్వంభర, హైదరాబాద్ : అరచేతిని అడ్డుపెట్టి సూర్య కాంతిని ఆపలేరు ప్రజల్లో కేసీఆర్ కి పెరుగుతున్న ఆదరణను సభకు ప్రజలు రాకుండా రోడ్లు తవ్వి అంతరాయం కలిగించి బిఆర్ఎస్ కు వస్తున్న ఆదరణను ఆపలేరు మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర ఈనెల 20వ తారీకు జగిత్యాలలో జరగబోయే బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు అన్న విషయాన్ని ముందే పసిగట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సభను విజయవంతం కాకుండా కుట్రలు పన్నుతోందని ఉపేంద్ర అన్నారు దానికి నిదర్శనమే రెండేళ్లుగా లేని పనులు ఇప్పుడే స్థానిక ఎమ్మెల్యే కు గుర్తొచ్చాయా అని ప్రశ్నించారు సభా ప్రాంగణానికి ప్రజలు రాకుండా రోడ్డును తవ్వి ప్రజలకు ఆటంకం కలిగించే విధంగా ప్రయత్నం జరుగుతున్నదని ఆయన మండిపడ్డారు. జగిత్యాల ఎమ్మెల్యే నీచ నికృష్ట చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే కాలంలో ఆయనకు తగిన గుణపాఠం తప్పదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన అన్నారు ఆల్టర్నేట్ రోడ్డు వేయకుండా రోడ్డును తవ్వి జగిత్యాల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తెలిసినా సభకు ఇబ్బంది కలిగించాలని కుటిల రాజకీయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు 420 హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేయని ప్రభుత్వం కొనసాగటానికి వీల్లేదని రైతులను ప్రజలను నిరుద్యోగులను మహిళలను వృద్ధులను వికలాంగులను మోసం చేసిన ఈ ప్రభుత్వా విధానాలను కెసిఆర్ గారు బెబ్బులిపులిలా ఈ సభలో గర్జించి ఈ ప్రభుత్వం యొక్క చేతకానితనాన్ని మోసపు విధానాలను ప్రజలకు తెలియజేస్తారని ఆయన అన్నారు రాబోయే కాలంలో తెలంగాణ ప్రజలందరూ కూడా ఉద్యమాన్ని ఏరకంగా నడిపారో ఈ ప్రభుత్వము చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేసి రాబోయే కాలంలో ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు అందరూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు

డా.కార్తీక్ కి బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు

విశ్వంభర, హైదరాబాద్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136వ జన్మదిన సందర్భంగా మెగా సిటీ నవకల వేదిక ,మదర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బొగ్గులకుంట లోని ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్లానింగ్ కమిషన్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి చేతుల మీదుగా సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో విశేషంగా సేవలందిస్తున్నటువంటి డాక్టర్ కార్తీక్కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డును ప్రధానం చేయడం జరిగింది. డాక్టర్ కార్తీక్ సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రి లో అనస్థీషిలో విభాగంలో డాక్టర్ గా విశేషమైన సేవలు అందిస్తున్నారు. కరోనా సమయంలో డాక్టర్ కార్తీక్ సేవలను గుర్తించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది అని తెలిపారు. డాక్టర్ చిన్నారెడ్డి డాక్టర్ కార్తీక్ గారి సేవలను కొనియాడుతూ డాక్టర్ వృత్తిని గొప్పగా వర్ణించారు. మానవసేవే మాధవ సేవ వైద్యో నారాయణ హరి అంటూ గొప్పగా కీర్తించారు.

దేశ ప్రజల భవిష్యత్తు కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ

- దేశ ప్రజల హక్కులను కాలరాయాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్రలు
- రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మనమందరం అండగా నిలబడాలి
- సంగారెడ్డి లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు

విశ్వంభర, సంగారెడ్డి : కేంద్రంలో ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం ఈ దేశ ప్రజల హక్కులను కాల రాయాలని కుట్రలు చేస్తోందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్, మహిళా బిల్ లలో లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని ఐబీ నుంచి పాత బస్ స్టాండ్ వద్ద వున్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి , టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ బిల్లు

ప్రతులు దహనం చేశారు. గ్రామాల నుంచి రాజధాని వరకు ఈ దేశ ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించేలా అంబేద్కర్ హక్కులు కల్పించారని కానీ కేంద్రంలో ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం.. ఈ దేశ ప్రజల హక్కులను కాల రాయాలని కుట్రలు చేస్తోందన్నారు.డీలిమిటేషన్ ఇష్టానుసారంగా చేస్తున్నారని, ఈ బిల్ పాస్ అయితే దేశం తీవ్రస్థాయిలో నష్టపోతుందని రాహుల్ గాంధీ చర్చ పెట్టారని అన్నారు.రానున్న ప్రమాదాన్ని ముందుగానే రాహుల్ గాంధీ గుర్తించారని చెప్పారు. దేశ ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా మారకుండా ఉండేందుకు, బిజెపి సాగిస్తున్న పొలిటికల్ గేమ్ ను ఆపడానికి రాహుల్ గాంధీ పార్లమెంట్లో పోరాడుతున్నారని పేర్కొన్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక, పార్లమెంటును కేవలం తాము ఎన్నికల్లో గెలిచేందుకు మాత్రమే వాడుకుంటోందని విమర్శించారు. ఈ దేశ ప్రజల జీవితాల గురించి, వారి భవిష్యత్తు గురించి, వారి సమస్యల పరిష్కారం గురించి పార్లమెంటులో చర్చించడానికి ప్రధాని మోదీ రెడీగా లేరన్నారు. దేశ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిరంతరం జనాల్లో ఉంటున్న రాహుల్ గాంధీని అడ్డుకునేందుకు మాత్రమే ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారన్నారు. జోడోయాత్ర, న్యాయ యాత్ర పేరిట వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ... దేశంలో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను దగ్గర నుండి గమనించారు. వాటి పరిష్కారమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు పార్లమెంటులో సామాన్యుల గురించి చర్చించడానికి ఎంపీలందరికీ అవకాశం కల్పించేవారు కానీ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశ ప్రజల సమస్యల గురించి మాట్లాడడానికి ఎంపీలకు అవకాశమే ఇవ్వడం లేదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బంగారం, పెట్రోలు, డీజిలు, ఎరువులు ఇలా అన్నింటి ధరలు పెరిగాయని, రైతులకు మేలు చేసే పథకాలు ఏవి అమలు కావడం లేదని జగ్గారెడ్ విమర్శించారు.దేశ ప్రజలు ఈ విషయాలను గమనించాలి. దేశ ప్రజల హక్కులను కాపాడేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మనమందరం అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.